ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

రౌతులపూడిలో : రౌతులపూడి మండ లం గిడజాం గ్రామంలో శ్రీరామ నవమి సందర్భంగా స్థానిక రామాల యంలో సీతా రాముల కళ్యాణం అత్యంత ఘనంగా నిర్వహించారు. సీతా రాముల కళ్యాణం చూపించే చిత్రపటాలను ట్రాక్టర్లపై అమర్చి ఊరేగింపుగా గ్రామస్తులంతా కదిలి ఘనంగా నిర్వహించారు. అనంతరం రామాలయం వద్ద అన్న సమారాధన కార్యక్రమాన్ని చేపట్టారు. సోమిరెడ్డి కొసరాజు, తంటపురెడ్డి కొండబ్బాయి, లోవ దొర, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

కాకినాడ రూరల్‌లో: శ్రీరామ నవమిని పురస్కరించుకుని సీతా రాముల వారి కళ్యాణం పిచ్చుక వీర నాగేశ్వరరావు, వీర భానుమతి దంపతులు స్థానిక ఆంజనేయ నగర్‌లోని తమ స్వగృహంలో శోభాయ మానంగా నిర్వహించారు. లోక కళ్యాణం కోసం వీర నాగేశ్వరరావు, తాత, నానమ్మ గారైన నాగేశ్వరరావు సూరమ్మ దంపతులు పదకొండు దశాబ్దాల క్రితం శ్రీరామ నవమి నాడు సీతారాములవారి కళ్యాణ మహోత్సవం ప్రారంభించి ప్రతి ఏటా నిర్వహిస్తే వారి తదనంతరం వీర నాగశ్వరరావు తండ్రి వీర్రాజు పద్మావతి దంపతులు కుటుంబ సాంప్రదాయాన్ని సుమారు 50 సంవత్సరాలు కొనసాగి ంచారు. అనంతరం తండ్రి వీర్రాజు1987లో మరణించగా వీర నాగేశ్వరరావు, వీర భానుమతి దంపతులు ప్రతి ఏటా సీతా రాముల వారి కళ్యాణ మహోత్సవం శ్రీరామ నవమినాడు జరుపుతున్నారు. ఈ సందర్భంగా పిచ్చుక నాగేశ్వరరావు మాట్లా డు తూ శోభకృత్ నామ సంవత్సరంలో భక్తులు రామనామ జపం చేయడం మంచిదని అన్నారు. తమ శక్తి మేరకు లోక కళ్యాణార్థం ప్రతి సంవత్సరం శ్రీరామ నవమినాడు సీతా రాముల కళ్యాణం జరుపుతామన్నారు.

విశాలాంధ్ర-మండపేట: శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని మండ పేట నియోజక వర్గంలో శ్రీరామ నవమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. కపిలేశ్వ రపురం, రాయవరం, మండ పేట మండలం, మండపేట పట్టణాల్లో రామాలయాల వద్ద గురువారం నిర్వహించిన సీతారాముల కళ్యాణోత్సవాలు అత్యంత ఘనంగా జరిగాయి. కళ్యాణ ఘట్టాన్ని తిలకించేందుకు రామభక్తులు, మహిళలు పోటెత్తారు. నియోజక వర్గంలోని ఆలయాలన్నీ జై శ్రీరామ్ నామస్మరణతో మార్మో గాయి. తొలుత ఆయా ఆలయాల్లో కొలువై ఉన్న శ్రీరాముడు సీతమ్మల ఉత్సవ మూర్తులను పల్లకిలో కూర్చోబెట్టి మంగళ వాయిద్యాలు, సన్నాయి మేళాలు, భారీ బ్యాండ్లు, బాజా భజంత్రీల నడుమ వీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు. స్వామి వార్లను ప్రత్యేక వాహనాలపై కపిలేశ్వరపురం, రావులపాలెం నదీ తీరాల వద్దకు తీసుకెళ్లి పుణ్య స్నానాలు చేయించి రామాలయాలకు చేర్చారు. అనంతరం శ్రీ సీతా రామచంద్రమూర్తుల కళ్యాణ క్రతువు జరిపించారు. గొల్లపుంత కార్యక్రమంలో కర్రెడ్ల ప్రసాద్, మద్దిరెడ్డి గంగారావు, మాజీ కౌన్సిలర్ సిద్దిరెడ్డి రామన్న, సాక్షి వెంకట రమణ, రెడ్డి గనేశ్వరరావు, దూడల కాశి, పీసారావు కొండ, గవర సత్తిబాబు, మెండు నాగు, సంగుల దుర్గా ప్రసాద్, తలాటి నాగబాబు, రెడ్డి చిన్న, రెడ్డి చింతయ్య కాపు, కట్టుమేను వీర్రాజు, సత్తి వెంకటేశ్వరరావు (వెంకన్న), గనిశెట్టి వీరబాబు, మోటుపల్లి నారాయణరావు, సత్తి పెద్దకాపు, గండి కొండయ్య, సూరా రపు పెద్దలు పాల్గొన్నారు.

సీతానగరంలో: మండలంలో ఉన్న అన్ని గ్రామాల్లో వాడవాడలా గల రామాల యాలలో తెల్లవారు జాము నుంచే భక్తు లతో సందడి వాతావరణం నెలకొంది. ఆలయాలలో పూలమాలలతో అలం కరించి బాజా భజంత్రీలు సంప్రదాయ పద్ధతిలో శ్రీ సీతారాముల కళ్యాణం చేశారు. శ్రీరామ నవమి ప్రత్యేక మైన బెల్లం పానకం పంపిణీ చేశారు. దీనిలో భాగంగా రఘుదేవపురం గ్రామంలో గల పెందుర్తి వారి రామాలయంలో మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్, మాజీ ఎంపీపీ పెందుర్తి దేవదాసు, పెందుర్తి అచ్చియ వారి అధ్వర్యంలో ఘనంగా శ్రీ రామనవమి వేడుకలు నిర్వహించారు. అనంతరం సుమారు 500 మందికి అన్నదానం చేశారు. చినకొండేపూడి గ్రామంలో పెదకొండేపూడి రోడ్డులో గల రామాలయంలో ఇంచార్జి కార్యదర్శి జీఎస్ఎన్ సాయి దంపతులు పీటల పై కూర్చుని శ్రీరామ కళ్యాణం చేయించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

అనపర్తిలో : మండలంలో వాడవాడల శ్రీ రామ నవమి ఉత్సవాలు గురు వారం అత్యంత వైభవంగా నిర్వహించారు. రామాల యాలు శ్రీరాముని నామ స్మరణతో మారుమో గాయి .జై శ్రీ రామ్,జై జై సీతా రామ్ అంటూ భక్తులు దైవ దర్శనం చేసుకుని పునీతులయ్యారు.పలు చోట్ల అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. కాగా ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు శ్రీ రామ నవమి పురస్కరించుకుని అనపర్తి, పొలమూరు, కొప్పవరం రెడ్డి,వెలమపేట రామాలయాల్లో సీతారాముల వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

దేవరపల్లిలో : దేవరపల్లి మండలంలో శ్రీరామ నవమి మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి రామాల యల్లో కాకుండా ప్రతి కూడలిలో చలువ పందిళ్లు వేసి ఉత్సవాలను నిర్వహించారు దేవరపల్లిలో మేరకే వీధి కోదండ రామాలయం పల్లపు వీధి రామాలయంలో సీతారాముల కల్యాణ మహోత్సవాలను అంగరంగ వైభవం నిర్వహించారు స్థానిక పురోహితులు కల్లూరి వెంకట సాయి శర్మ పెదసనగంటి శశికాంత్ శర్మలు కల్యాణోత్సవాలు ఘనంగా నిర్వహించారు పల్లపు వీధి రామాలయం వద్ద ఉప్పలపాటి సుబ్బారావు పద్మావతి దంపతులు రామాలయం వద్ద మాధవరపు గోపాలకృష్ణ దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు మండలంలో దుద్దుకూరు పల్లంట్ల చిన్నాయగూడెం ఎర్నగూడెం గౌరీపట్నం దుద్దుకూరు బందపురం లక్ష్మీపురం కొలుకూరు త్యాగం పూడి గ్రామాలలో శ్రీరామనవమి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రాముని వ్యక్తిత్వం గురించి వివరించారు

చాగల్లులో: మండలంలో అన్ని గ్రామాల్లో రామాల యాల వద్దప్రజలంతా ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే శ్రీరామ వేడుకలు గురువారం ఘనంగా జరుపు కున్నారు. ఈ సందర్భంగాఎంతో భక్తి శ్రద్ధలతో అన్ని గ్రామాలలో దేవాలయాలు నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద రాముల వారి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. అన్ని దేవాలయాలు భక్తులతో కిట కిట లాడాయి. ప్రసాదాలతో పాటు పానకాలు భక్తులు స్వీకరించారు. జనం బారు తీరారు.

కరపలో : కరప మండలంలో శ్రీరామనవమి వేడుకలును వాడవాడలా భక్తులు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రతి రామాలయం వద్ద ఉదయాన్నే పానకం నీళ్లు, వడపప్పు, బెల్లం నైవేద్యాలుగా శ్రీరామచంద్రమూర్తి అర్పించి భక్తులు తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఎక్కడకక్కడ అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. అన్ని దేవాలయాలు భక్తులతో సీతారాములకు కళ్యాణం అంగరంగ వైభవంగా భక్తులు జరిపించారు.

మౌలిక వసతుల కల్పనలో అగ్రగామి రెడ్ క్రాస్

-కలెక్టర్ కృతికా శుక్లా

విశాలాంధ్ర-కాకినాడ : విభిన్నమైన సేవలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే అగ్రగామిగా ఉన్న రెడ్ క్రాస్ కాకినాడ జిల్లా శాఖ మౌలిక వసతుల నిర్మాణంలో కూడా అద్భుతమైన ప్రగతి సాధించడం పట్ల రెడ్ క్లాస్ జిల్లా శాఖ అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతిక శుక్లా సంతోషం వ్యక్తం చేసారు. 35 లక్షల రూపాయల వ్యయంతో కాకినాడ గాంధీనగర్లో ఉన్న రెడ్ క్రాస్ ప్రాంగణంలో నిర్మించిన మూడంతస్తుల పార్కింగ్ సముదాయం, ప్రకృతి వైపరీత్యాల నిర్వ హణ ప్రథమ చికిత్స కేంద్రాల భవనాన్ని కలెక్టర్ గురువారం ప్రారంభించారు. రిలయన్స్ సంస్థ బహూకరించిన 8 లక్షల రూపాయల విలువైన అంబులెన్సును సంస్థ ప్రతినిధి పి సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా కలెక్టర్ అందుకు న్నారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ మన జిల్లా రెడ్ క్రాస్ సంస్థ బ్లడ్ బ్యాంకు తలసీమియా సేవా కేంద్రం, వృద్ధాశ్రమం విభిన్న ప్రతిభావంతుల పాఠశాలల వంటి ఉన్నత సేవా సంస్థలను నిర్వహిస్తూ మౌలిక వసతుల కల్పనలో సైతం రాష్ట్రములో మొదటి స్థానంలో ఉండటం గర్వ కారణమని దీనికై కృషి చేస్తున్న సంస్థ చైర్మన్ వైడి రామారావు, పాలక వర్గ సభ్యులను అభినం దించారు. భవిష్యత్తులో చేపట్టబోయే మరిన్ని సేవాకార్యక్రమాలుకు కూడా తన సహకారం ఉంటుందని తెలియ చేసారు. రెడ్ క్రాస్ చైర్మెన్ రామారావు మాట్లాడుతూ నూతన అంబులెన్సును రెడ్ క్రాస్ ఆత్మబంధు వాహన సేవలకు ఉపయో గించనున్నట్లు తెలిపారు. కలెక్టర్ సంస్థ ఇంజి నీరు, పాలక వర్గ సభ్యులు ఎస్విఎమ్ చంద్ర శేఖర్ ఇంకా నిర్మాణంలో పాలు పంచుకున్న వారిని నూతన వస్త్రాలతో కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి కే శివ కుమార్, పాలక వర్గ సభ్యులు ఎన్ భానుమతి, ఎం విశ్వేశ్వరరావు, వైద్యులు డాక్టర్ పి దుర్గరాజు, వి రామకృష్ణ, పరాశర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు పోరాటానికి 700 రోజులు

విశాలాంధ్ర-కాకినాడ, కచేరిపేట : విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభించిన ఆందోళన 700 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏప్రిల్ ఒకటో తేదీన కాకినాడ జిల్లా కేంద్రంలో కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించాలని సీఐటీయు ఆఫీసులో ఐఎఫ్‌టియు జిల్లా సహాయ కార్యదర్శి గుబ్బల ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశంలో కేంద్ర కార్మికసంఘాలు నిర్ణయించాయి. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, ఎన్‌టియుసి కాకినాడ నగర అధ్యక్షులు గదుల సాయిబాబు, ఐఎన్‌టియుసి కాకినాడ జిల్లా అధ్యక్షులు తాళ్లూరి రాజు మాట్లాడుతూ, విశాఖ స్టీల్ ప్లాంటుకు గుండెకాయ లాంటి బ్లాస్ట్ ఫర్నేస్-3ని 14 మాసాల నుంచి మూసివేసి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విశాఖ స్టీలును దొడ్డిదారిన బలహీన పర్చడానికి కుట్ర చేస్తున్నదని విమర్శించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ఒక్కదానికే రైల్వే ర్యాక్‌లు ఇవ్వకుండా కేంద్రం అడ్డుపడుతున్నదన్నారు. కార్మికులకు, ఆఫీసర్లకు పెరగవలసిన జీతాలు 2017 నుంచి పెంచకుండా, కోవిడును అడ్డంపెట్టుకొని కార్మికులకు ప్రమోషన్లు పూర్తిగా నిలిపివేశారన్నారు. రాష్ట్రంలో అధికారంలోవున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్రం చేస్తున్న దుర్మార్గ చర్యలను ఎక్కడా వ్యతిరేకించకుండా సహకరిస్తుందని విమర్శించారు. పైగా విశాఖ స్టీల్ ప్లాంట్ భూములు 4వేల ఎకరాలు రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వాలని బేరం పెట్టడం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇద్దరూ కలసి విశాఖ స్టీల్ ప్లాంటు ను బలహీనపరచి పోస్కో, అదానీలకు కట్టబెట్టాలని తీవ్రంగా కుట్ర చేస్తు న్నారన్నారు. విశాఖ ఉక్కును పరిరక్షించుకునే పోరాటానికి రాష్ట్రవ్యాప్తంగా కార్మికవర్గం, రైతాంగం, ప్రజాసంఘాలు, ప్రజలు, వర్తక వ్యాపార వర్గాలు మద్దతు ఇవ్వాలని కోరారు. ఏప్రియల్ 1వ తేదీన విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణ కోసం-కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాలు పూలే విగ్రహంవద్ద చేసే ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు పలివేల వీరబాబు, మెడిశెట్టి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకి ఓ.టి.ఎస్ పథకం ద్వారా ఇళ్ల పట్టాలు

- జిల్లా కలెక్టర్ డా.మాధవీ లత.

విశాలాంధ్ర - కొవ్వూరు: కొవ్వూరు పట్టణంలో ఇందిరమ్మ ఇళ్ల కి సంబందించి అర్హత ఉన్న వారికీ ఓ.టి.ఎస్ పథకం ద్వారా ఇళ్ల పట్టాలు ఇచ్చేవిధం గా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.మాధవీలత పేర్కొన్నారు. బుధవారం కొవ్వూరు ఆర్డీఓ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్ తో కలిసి గతంలో ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ల పై రెవెన్యూ, హౌసింగ్, సమన్వయ శాఖల అధికారులతో కలెక్టర్ మాధవీలత సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె. మాధవీ లత మాట్లాడుతూ కొవ్వూరు లో 1632 ఇందిరమ్మ ఇళ్ళు వున్నాయని, అర్హత గల వారందరికీ పట్టాలు అందించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. గతంలో 527 మంది లబ్ధిదారులకి ఇళ్ళు నిర్మించడం జరిగిందన్నారు. వీటిలో వన్ టైం సెటిల్ మెంట్ క్రింద 187 మంది నిర్దేశించిన సొమ్ము చెల్లించడం జరిగిందన్నారు. వీరికి త్వరలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. మిగిలిన లబ్ధిదారులను రెవిన్యూ, హౌసింగ్ సమన్వయ శాఖల అధికారులు ఆధ్వర్యం లో తనిఖీ చేసి, వారి అర్హత ను బట్టి ఇళ్ల పట్టాలు మంజూరు చేసే విధంగా క్షేత్ర స్థాయి పరిశీలన వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్డీవో ఎస్. మల్లి బాబు, మునిసిపల్ కమిషనర్ బి. శ్రీకాంత్, హౌసింగ్ డి. హేచ్. ఓ, జి. పరశురామ్, హౌసింగ్ డి. ఈ, ఎం. శ్రీనివాస రావు, హౌసింగ్ ఎ. ఈ, డి. ఎస్. ఛాంబర్లిన్ తదితరులు పాల్గొన్నారు.

కనులు పండువుగా మామిడాడ కోదండరాముడి కల్యాణం

- పట్టు వస్త్రాలు సమర్పించిన కాకినాడ, అంబేద్కర్ కోనసీమ జిల్లాల కలెక్టర్లు హిమాన్షు శుక్లా,

- స్వామి వారిని దర్శించుకున్న ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారు అజయ్ కల్లామ్

విశాలాంధ్ర- పెదపూడి : పెదపూడి మండలం గొల్లలమామిడాడలో కొలువై రాష్ట్ర వ్యాప్త ఖ్యాతిగాంచిన శ్రీకోదండ సీతారాముని కల్యాణం కడు రమణీయంగా జరిగింది. గురువారం తెల్లవారు జాము నుంచి భక్తులు ఆలయ సమీపంలోని కోనే రులో పుణ్యస్నానాలు ఆచరిం చారు. స్వామివారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. వివిధ దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్త జనంతో ఆలయ ప్రాంగణం కిటకిట లాడింది. ఉదయం 11.20 గంటల కు స్వామి వారిని కల్యాణ వేదిక వద్దకు తీసుకొ చ్చారు. ప్రభు త్వం తరుపున కాకినాడ జిల్లా, అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్లైన కృతికా శు క్లా, హిమాన్షు శుక్లా దంపతులు, ఎమ్మె ల్యే డాక్టర్ సత్తి సూర్య నారాయణరెడ్డి ఆదిలక్ష్మి దంపతులు సీతారాములకు పట్టువస్త్రాలు తలంబ్రా లను సమర్పించారు. ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారుడు అజయ్ కల్లామ్ స్వామి వారిని దర్శించుకుని కల్యాణంలో కూర్చు న్నారు. అలాగే ఎమ్మెల్యే సూర్యనారా యణరెడ్డితో పాటు, పలువురు భక్తులు స్వామి వారికి మంచి ము త్యాలు తలంబ్రాలుగా సమర్పిం చారు. అలాగే ఆలయ ధర్మకర్త ఇంటి నుంచి మంచి. ముత్యాలు, తలంబ్రాలు, పండ్లు, పుష్పాలు, పట్టు వస్త్రాలను పల్లకిలో ఊరేగి ంపుగా వేదిక వద్దకు తీసుకొచ్చారు. ఘనంగా మధ్యాహ్నం 12.30 గంటలకు కల్యాణ సంకల్పం ప్రారంభమైంది. మాం గాల్య సూత్ర ధారణ రాముల వారిచే చేయిం చారు. 2.30 గంట లకు మంచి ముత్యాలు తలంబ్రాలు పోశారు. రామయ్య తండ్రి కల్యా ణాన్ని భక్తులు కనులారా తిలకిం చారు. ఇక్కడ ఆనవాయితీగా సాగే పిల్లల వేలంపాట తంతు యధావి ధిగా జరిగింది. కళ్యాణానికి వచ్చిన భక్తులకు ఆలయ అధికారులు మంచి ముత్యాలు తలంబ్రాలు, బియ్యం. పంపిణీ చేశారు.

కళ్యాణం మండపానికి తరలి వచ్చిన వెంకన్న

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం కల్యాణ వెంకన్న ముస్తాబు అయ్యారు. శుక్రవారం జరిగే కళ్యాణానికి పెద్దలతో తరలివచ్చారు. ఎదురు సన్నాహక కార్యక్రమం వైభవంగా సాగింది. స్వామి తరపున అబ్బిరెడ్డి నరేష్ దంపతులు మేళతాళాలతో కళ్యాణ వేదిక వద్దకు చేరుకోగా అమ్మవారి తరుపున బండిగుప్తాపు పాండురంగ దంపతులు స్వాగతం పలికారు. అనంతరం ఇరుపెద్దలు ఎదురు సన్నాహక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని సుదర్శన మురళీకృష్ణ ఆచార్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ దూడల వీరితా దేవి, ట్రస్ట్ బోర్డు సభ్యులు యెండూరి వీర రాఘవ, నడింపల్లి వర్మ, కాలే చంటి కాపునాడు నాయకులు అబ్బిరెడ్డి సురేష్, పట్టణ వైసీపీ అధ్యక్షులు దూడల ఫణి, ఆలయ ఈఓ డి సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

కోకోఫెడ్ డివిజనల్ కో ఆర్డినేటర్‌గా అరిగెల

విశాలాంధ్ర-అమలాపురం: అమలాపురం పట ్టణానికి చెందిన అరిగెల వెంకట రామారావును కోనసీమ కన్స్యూమర్స్ ఆర్గనైజేషన్ ఫెడరేషన్ (కోకో ఫెడ్) అమలాపురం డివిజన్ కో-ఆర్డి నేటర్‌గా నియమితులయ్యారు. కోకో ఫెడ్ జనరల్ సెక్రటరి ఎస్ ఆదిత్య కిరణ్ నియ మించారు. ఈ నియామకా నికి సహకరించిన కోకో ఫెడ్ చైర్మన్ అరిగెల బలరామమూర్తి, జనరల్ సెక్రటరి ఎస్ ఆదిత్య కిరణ్ పిఆర్‌ఓ జిఎస్ రావులకు ధన్యవాదములు తెలిపారు.

విశాలాంధ్ర
గోదావరి జిల్లా
కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

ఫ్రెండ్స్ ఎన్ ఫ్రెండ్స్ సేవలు ఆదర్శనీయం

కమిషనర్ చేతుల మీదుగా మజ్జిగ చలివేంద్రం

విశాలాంధ్ర-మండపేట: పట్టణంలో పదిమందికీ అనేక రూపాల్లో సహాయ పడుతున్న ఫ్రెండ్స్ ఎన్ ఫ్రెండ్స్ సంస్థ అందిస్తున్న సేవలు ఆదర్శనీయమని మండపేట మున్సిపల్ కమిషనర్ త్రిపర్ణ రామ్ కుమార్ అన్నారు. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చ డానికి ప్రతీ యేటా మాదిరిగా ఏర్పాటు చేస్తున్న మజ్జిగ చలి వేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు బిక్కిన చక్రవర్తి, ప్రధాన కార్యదర్శి సంకా శ్రీనివాస రంగా, కోశాధికారి పోతంశెట్టి సత్తిబాబు, కాశిన కాశీ విశ్వనాథం, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

లారీ స్టాండ్ అధ్యక్షులుగా పబ్బినీడి విజయం

ప్రశాంతంగా ముగిసిన యూనియన్ ఎన్నిక

విశాలాంధ్ర-సామర్లకోట: సామర్లకోట పట్ట ణంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వ హించే లారీ స్టాండ్ అసోసియేషన్ అధ్యక్ష పదవి ఎన్నిక గురువారం ప్రశాంత వాతావరణం లో జరిగింది. అధ్యక్ష పదవికి మాజీ కార్య దర్శి ముత్యం రాజబాబు పబినీడి దుర్గాప్రసాదులు పోటీలో ఉండగా వారికి గాను ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ నిర్వహి ంచారు. అసోసియేషన్ పరిధిలో మొత్తం 358 ఓట్లు ఉండగా వాటిలో 353 ఓట్లు పోలయ్యాయి. కాగా ముత్యం రాజు బాబు కన్నా పబ్బిడి దుర్గాప్రసాద్‌కు 70 ఓట్లు అధికంగా రావడంతో దుర్గాప్రసాద్ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. స్థానిక సీఐ కే దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్సై లోవరాజు ట్రాఫిక్ ఎస్ఐ గారగా రావు తదితరులు పోలింగ్ బూత్ వద్ద సిబ్బందితో బందోబస్తును నిర్వహించారు. కాగా ఓట్ల లెక్కింపు అనంతరం విజయం సాధించిన దుర్గాప్రసాద్ లారీ స్టాండ్ ఆవరణలో ఉన్న వినా యక ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం పరిసర ప్రాంతాల్లో విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు.

బాధితులకు అండాగా వుంటాం

విశాలాంధ్ర-కరప: కులం పేరుతో దూషించ బడి, దాడికిగురికాబడి గాయలుపాలైన, వ్యక్తు లకు అండగా పివిరావు మాలమహానాడు వుంటుందని పివి రావు జాతీయ మాల మహా నాడు అధ్యక్షుడు పండు అశోక్ కుమార్ తెలిపారు. కరప నక్క వారి పేటలో ఉన్న బాధితులను గురువారం పరామర్శించి గొడవకు గల కారణాలను బాధితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డీఎస్పీ మురళీకృష్ణ రెడ్డితో ఫోన్లో మాట్లాడి అత్యాచార కేసు యొక్క వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులకు కావలసిన సత్వర న్యాయం, ఆర్థిక పునరావాసం కల్పించాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బత్తిన సామ్యూల్, కాకినడ జిల్లా ఉపాధ్యక్షుడు మాత అప్పారావు, మేఘరాజు, జార్జి రాజు, శేఖర్, ఉల్లం శ్రీను, బక్కే సత్తిబాబు, మాత ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఒలింపియాడ్ పరీక్షలలో సత్తా చాటిన సూర్య చంద్ర

విశాలాంధ్ర-సీతానగరం: ఒలింపియాడ్ పరీక్షలలో సత్తా చాటిన సూర్య చంద్ర ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల. ఈ సందర్భంగా పాటశాల కరెస్పాండెంట్ ప్రసన్నా రెడ్డి మాట్లాడుతూ సిల్వర్ జోన్ ఫోడేషన్ నిర్వహించి ఒలింపియాడ్ పరీక్షలలో ప్రకటించిన సైన్స్ ఒలింపియాడ్ లెవెల్ రెండులో స్టేట్, జోనల్ లెవెల్స్‌లో సూర్య చంద్ర పాటశాల విద్యార్థులు గోల్డ్, సిల్వర్, బ్రంజ్ పతకాలు సాధించా రన్నారు. అలగే సూర్య చంద్ర పాటశాల నుండి 52 మంది విద్యార్థులు లెవెల్ 2 హర్హత సాధించగా దీనిలో 10 గోల్డ్, 12 సిల్వర్, 7 బ్రంజ్ పతకాలు సాధించగా కొంత మంది విద్యార్థులు 100లోపు ర్యాంకులు సాధించారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాటశాల హెచ్ఎమ్ ఫణింద్రరావు, ఇంచార్జి రామకృష్ణ, ఏట సుమంత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చలివేంద్ర కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-చాగల్లు: వేసవి కాలం దృష్టిలో ఉంచుకుని బాటసారులకు దాహం తీర్చే భాగంగా చాగల్లు లైన్స్ క్లబ్ మరియు మదర్ తెరిసా సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం చాగల్లు గ్రామ శివారు ఇంద్రమ్మ కాలనీ జగనన్న కాలనీ ప్రజలకు చలివేంద్ర కేంద్రాన్ని లైన్స్ క్లబ్ అధ్యక్షుడు పిచ్చుకల వీర వెంకట సత్యనారాయణ, మరియు మదర్ తెరిసా సేవా సమితి అధ్యక్షులు పోలిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు వారిరువురిని అభినందించారు.